సురక్షతో పేదల ఆరోగ్యానికి భరోసా

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- దూబచర్ల, గుడ్డిగూడెం వైద్య శిబిరాల సందర్శన
- కురుకూరు శిబిరం ప్రారంభం
- డివిజన్‌లోని ఏడు చోట్ల వేలాది మంది పేదలకు వైద్యం

నల్లజర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోందని ఆయన చెప్పారు. మండలంలోని దూబచర్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. పిల్లల వైద్యుడు స్వాగత్, గైనకాలజిస్టు హేమ, దూబచర్ల పీహెచ్‌సీ డాక్టర్లు గంగాధరరావు, రాజశేఖర్ మొత్తం 610 మందికి వైద్య పరీక్షలు చేశారు. వారిలో 26 మందిని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఎమ్మెల్యేతో పాటు నల్లజర్ల సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, దూబచర్ల సర్పంచ్ తాడిగడప బాలయ్య, వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గుడ్డిగూడెంలో 255 మందికి..

గోపాలపురం: మండలంలోని గుడ్డిగూడెం సచివాలయం వద్ద మంగళవారం సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సందర్శించారు. శిబిరంలో 255 మంది రోగులకు వైద్యులు బీపీ, షుగర్, కంటి, ఎముకల వ్యాధులకు పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నలుగురు రోగులను రాజమహేంద్రవరం ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సర్పంచ్ మడిచర్ల ప్రసాద్, నాయకులు తోట నాగేశ్వరరావు, రత్నాజీ, ప్రభాకరరావు హుకుంపేట, గోపాలపురం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


దూబచర్లలో రోగులకు మందుల కిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


సత్యవాడలో మందులు అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు భాస్కర రామయ్య

ఇప్పటి వరకూ నియోజకవర్గంలో 30 శిబిరాలు

దేవరపల్లి: మండలంలోని కురుకూరులో నిర్వహించిన సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ అధ్యతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఇప్పటి వరకూ 30 వైద్య శిబిరాల ద్వారా సుమారు 1,500 మందికి వైద్య సేవలు, మందులు అందించామన్నారు. 250 మందిని మెరుగైన వైద్యం కోసం ఉన్నతాసుపత్రులకు రిఫర్ చేసినట్టు తెలిపారు. వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన ఐదు వార్డులను, ఐసీడీఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే తలారి పరిశీలించారు. వైద్యులు సాంబశివరావు, మంజునాథ, వర్మ, సురేఖ, అశ్వర్ధన 404 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 10 మందిని ఉన్నతాసుపత్రులకు రిఫర్ చేశారు. సర్పంచ్ కొయ్యలమూడి అనంతలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పాట్టి స్వర్ణలత, మండల ప్రత్యేకాధికారి జి.రాధాకృష్ణ, ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీటీసీ సభ్యుడు కరుటూరి నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

సత్యవాడలో 551 మందికి..

ఉండ్రాజవరం: మండలంలోని సత్యవాడలో సర్పంచ్ ఇందుకూరి దేవీభార్గవి ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వేలివెన్ను పీహెచ్‌సీ డాక్టర్ ఎస్‌జే ఇర్ఫాన్ ఆధ్వర్యంలో రియా సుజన్ (నేత్ర వైద్యం), శ్రీనివాసు (చర్మవ్యాధుల నిపుణులు), ఉషాదేవి (జనరల్ మెడిషన్)లు మొత్తం 551 మంది రోగులకు వివిధ వైద్య పరీక్షలు చేశారు. వారిలో ఐదుగురిని ఆపరేషన్ల నిమిత్తం ఉన్నతాసుపత్రులకు రిఫర్ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు, ఐవీఎస్ రాజు, పెనుమత్స గణపతిరాజు, పెనుమత్స సుబ్బరాజు, కె.శ్యాంబాబు, మరపట్ల నాగరాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, నాగేశ్వరరావు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెండ్యాలలో 396 మందికి..

నిడదవోలు రూరల్: మండలంలోని పెండ్యాల గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆ పంచాయతీ సర్పంచ్ కారింకి అన్నవరం ప్రారంభించారు. కానూరు పీహెచ్‌సీ వైద్యుడు హేమరాజు పర్యవేక్షణలో ఆరుగురు వైద్య నిపుణులు 396 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉప సర్పంచ్ బైర్రాజు సత్యరాజు, వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పులూరి రామకృష్ణాంజనేయులు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లులో 535 మందికి..

చాగల్లు: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంధ్రోతు సురేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్, డెంటల్, జనరల్, గైనకాలజీ, ఆప్తమాలజీ విభాగాల వైద్యులు 535 మంది రోగులను పరీక్షించి, సేవలు అందించారు. వారిలో 46 మందిని ఉన్నతాసుపత్రులకు రిఫర్ చేశారు. 37 మందికి ఈసీజీ తీశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్ష, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, ఎంపీటీసీలు ఉన్నమట్ల విజయకుమారి, ఎస్‌కే పాషా, జాలెం వెంకట్రావు, ఎంపీడీవో బి. రాంప్రసాద్, తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి, వైద్యులు కె లక్ష్మీప్రియ, ఈ.తనూజ, ఎం.సౌజన్య, సీహెచ్‌వో సుధీర్ పాల్గొన్నారు.


కొవ్వూరు మండలం ధర్మవరం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

ధర్మవరంలో 617 మందికి..

కొవ్వూరు: ధర్మవరంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 617 మందికి వైద్యులు సేవలు అందించారు. ఈ వైద్య శిబిరాన్ని ధర్మవరం సర్పంచ్ నేరుడుమిల్లి నాగమణి ప్రారంభించారు. మలకపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి బి. మైఖేల్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల వైద్యులు రోగులకు పరీక్షలు చేశారు. 119 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 84 మంది కళ్లజోళ్లు అందజేశారు. 30 మందికి ఆరోగ్యశ్రీ వైద్యానికి సిఫార్సు చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు వెంపాటి సురేష్, వెంపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు జొన్నకూటి రోహిణి కోమలి, బొబ్బన కృష్ణ, పోలిశెట్టి సత్యనారాయణ ,జలాది రవికుమార్ పాల్గొనానరు. ఈఎన్‌టీ వైద్య నిపుణుడు జి.శ్రీనివాసరావు, గైనకాలజిస్టు తమలిక, డాక్టర్ ప్రవీత సేవలు అందించారు.

ఆసుపత్రిలో బోరు ఏర్పాటుకు పూజలు


ఆసుపత్రి ప్రాంగణంలో నూతన బోరుకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

కొవ్వూరు: పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ప్రాంగణంలో కొత్తగా వేస్తున్న బోర్‌కు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆ వార్డు కౌన్సిలర్ తోట లక్ష్మీ ప్రసన్న, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నగ్గళ్లపాటి శ్రీనివాస్, వరిగేటి సుధాకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్ పూజలు చేశారు. దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షుడు ముదునూరి నాగరాజు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో బోరు, మోటార్ ఏర్పాటుకు రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత రూ.2.10 లక్షలు మంజూరు చేయించారని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

స్వచ్ఛంద సేవకుడు వెలిచెర్ల మృతి


జనార్దనరావు (ఫైల్)

నల్లజర్ల: కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల్లో దీర్ఘకాలం పాటు కార్యకర్తగా పనిచేసిన అనంతపల్లికి చెందిన స్వచ్ఛంద సేవకుడు వెలిచెర్ల జనార్దనరావు (65) మృతి చెందారు. రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైఎస్సార్ సీపీ నాయకులు బళ్ళ నాని, చిక్కాల నాగేశ్వరరావు, ముత్యాల నాని, ప్రత్తి మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.